


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 22 మే 2025 పేజీలు 8




సుసంపన్న ఆరోగ్యాంధ్ర లక్ష్యంగా

# యోగాంధ్ర

- ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు ఊరూవాడా యోగాంధ్ర మాసోత్సవాలు
- ఆనందమయ జీవితానికి ప్రతిఒక్కరూ యోగాకు చేరువకావాలి
- కనీసం రెండు కోట్ల మందిని భాగస్వామ్యం చేసేలా కార్యక్రమాలు
- నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం
- రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు
- యోగా ప్రయోజనాలను చాటిచెప్పి జీవితాంతం ఆచరించేలా ప్రోత్సాహం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 21, మేజర్ న్యూస్ :** సుసంపన్న, ఆరోగ్య, ఆనందమయ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 సాకారం దిశగా ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార, జనజాగృతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. బుధవారం కృష్ణానదీ తీరాన హరిత బెరం పార్కు-పున్నమిఘాట్‌లో ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఇందులో వివిధ శాఖల అధికారులు, యోగా ఔత్సాహికులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొనగా యోగా ట్రైనర్ రామాంజనేయులు యోగా ప్రయోజనాలతో పాటు పతంజలి యోగ సూత్రాలను వివరించి, యోగాభ్యసనాలు 2



తెలుగు జాతి ఉన్నంత వరకు

## టీడీపీ ఉంటుంది

- చరిత్ర తిరగరాసేలా కడప మహానాడు నిర్వహిస్తాం
- సంస్థాగత నిర్మాణమే తెలుగుదేశం పార్టీకి పునాది
- నాలుగు దశాబ్దాలుగా పార్టీని కాపాడుతున్నది కార్యకర్తలే
- కార్యకర్తకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది
- మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 7లో...



ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది పనితీరులో

## మార్పు రావాలి

- టీమ్ జీజీహెచ్ స్ఫూర్తితో పనిచేయాలి
- రోగులకు సేవలందించి మన్ననలు పొందడంలో అగ్రస్థానంలో నిలవాలి
- సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2లో

జూన్ నెల 5వ తేదీ నుండి

## మసుల ఫెస్ట్

- జల క్రీడలను, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలను సమర్థవంతంగా నిర్వహిస్తాం
- రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వచ్చే జూన్ నెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరగనున్న మసుల ఫెస్ట్‌లో భాగంగా జల క్రీడలను, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలను అధికారులతో సమన్వయం చేసుకొని సమర్థవంతంగా నిర్వహిస్తామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం మిగతా 7లో...

## రేషన్ కార్డు కష్టాలు

2లో..

- ప్రభుత్వం మారిన పాలన మారలేదు
- విమర్శిస్తున్న స్థానికులు



# తిరుపతిలో దళిత విద్యార్థిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్



**పమిడిముక్కల మే 21 మేజర్ న్యూస్ :** తిరుపతిలో ఇంజినీరింగ్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని పమిడిముక్కల మండల వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన పమిడిముక్కలలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని కిడ్నాప్ చేసి, దారుణంగా దాడి చేసిన సంఘటన, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి అనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన దగ్గర నుంచి దళితులకు,మహిళలకు రక్షణ లేకుండా పోయిందని దళిత ఇంజనీరింగ్ విద్యార్థి జేమ్స్‌ను అపహరించి, ఒకటిన్నర రోజుల పాటు తీవ్రంగా శారీరక దాడికి గురిచేయడం క్షమించరాని విషయమన్నారు. రూపేష్ అనే రౌడీషీటర్ నేతృత్వంలోని చోటా బ్లేడ్ గ్యాంగ్ సభ్యులు ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. ఈ దాడిలో బాధితుడిపై కత్తులు, హాకీ స్టిక్‌లతో దాడి చేసి, తీవ్ర గాయాలు కలిగించారని, అంతేకాకుండా మూత్రం తాగించి తనను చిత్ర హింసలకు గురిచేశారని బాధితుడు కన్నీరు పెట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అధికార తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాల రక్షణలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం దళితులపై దాడులు పెరుగుతున్నాయని, రాష్ట్రంలో శాంతి భద్రతలు విఫలమయ్యాయనడానికి జేమ్స్ విషయమే నిదర్శనమన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి జరుగుతున్న అన్యాయంపై గొంతు విప్పే వారికి రక్షణ లేదని, అధికారపార్టీ నాయకుల డైరెక్షన్‌లో కక్ష సాధింపు చర్యల్లో మునిగితేలుతున్న పోలీసు యంత్రాంగం పౌరులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దళితులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో బలహీన వర్గాల వారికి భద్రత కల్పిస్తూ కుల ఆధారిత హింస, అరాచకాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మహేష్ పేర్కొన్నారు.

# దురుద్దేశ పూర్వకంగా చీటింగ్ చేసిన కేసులో నిందితునికి 2 ఏళ్ల జైలుశిక్ష, జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్ జిల్లా, పోలీసు కమిషనరేట్ పరిధిలోని కృష్ణలంక పోలీసు స్టేషన్ లో నమోదైన కేసులో నిందితుడైన కృష్ణా జిల్లా, మచిలీపట్టణం, నెలకుర్రు గ్రామానికి చెందిన భవిశెట్టి సురేంద్రబాబు (38) పై నేరం ఋజువైనందున బుధవారం 2వ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ నెట్టం రాధిక నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఫిర్యాది కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలో మెట్లబజార్ ఏరియాలో తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నట్లు, ఫిర్యాది తల్లికి అవసరాల నిమిత్తం కృష్ణ లంక యస్.బి.ఐ. బ్యాంకు, భాస్కరరావు పేట బ్రాంచ్‌లో ఫిర్యాది అకౌంట్ నుండి ఫిర్యాది తల్లి అకౌంట్ కు మూడు లక్షల రూపాయలను వేయు సమయంలో అకౌంట్ నంబర్ చివరి అంకె తప్పుగా వేసినట్లు దాని వలన డబ్బులు ఫిర్యాది తల్లి అకౌంట్ కు వెళ్లకుండా మచిలీపట్టణం, నెలకుర్రు గ్రామానికి చెందిన భవిశెట్టి సురేంద్రబాబు అకౌంట్ లో పడినట్లు తెలిసికుని వారితో ఫోన్ లో మాట్లాడగా డబ్బులు తిరిగి ఇస్తాను అని చెప్పి ఇవ్వకుండా అతని బంగారపు వస్తువులను విడిపించుకున్నట్లు, ఎప్పుడు అడిగినా ఇస్తాను అంటూ కొద్ది రోజుల తరువాత నేను ఇవ్వను అని చెప్పినట్లు, కావాలని దురుద్దేశ పూర్వకంగా డబ్బులు వాడుకుని మోసం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై కృష్ణలంక పోలీస్ వారు కేసు నమోదు చేసి ధర్యాప్తును ప్రారంభిండమైనది. దర్యాప్తులో భాగంగా ఎస్.ఐ.కి రాబడిన సమాచారం మేరకు ది.05-03-2017న భవిశెట్టి సురేంద్రబాబును అరెస్టు చేసి, కోర్టు లో ప్రవేశపెట్టడం జరిగింది.

విచారణ అనంతరం నిందితుడైన మచిలీపట్టణం, నెలకుర్రు గ్రామానికి చెందిన భవిశెట్టి సురేంద్రబాబు (38 సం.రాలు) పై నేరం ఋజువైనందున ది.21-05-2025 వ తేదీన 2వ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ నెట్టం రాధిక నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. జరిమానా నుండి బాధితులకు రూ.9,000/- ఇవ్వాలని ఆదేశించడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. సత్యవాణి, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వరరావు, ప్రస్తుత కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎస్.వి.వి.నాగరాజు, అప్పటి ఎస్.ఐ. టి.మురళి, సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 08 మంది సాక్షులను విచారించడం జరిగింది.



# ఆధార్ సెంటర్ లో ప్రజల ఇబ్బందులను పరిశీలించాలని వినతి

**నందిగామ, మే 21, మేజర్ న్యూస్:** పట్టణము, పరిసర ప్రాంతాలలో నివసించే ప్రజలు, చిన్నపిల్లలు ముఖ్యంగా వృద్ధులు ఆధార్ నమోదు కేంద్రాలకు వెళ్లి పడిగాపులు కాస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు.గడువు దగ్గర పడుతున్న పరిస్థితుల్లో ఆధార్ నమోదు చేసుకోవడానికి ఆధార్ కేంద్రాలకు వెళ్లిన, బ్యాంకులకు వెళ్ళిన సర్వర్ పని చేయడం లేదని వ్రాసి డిస్ప్లే చేయడం, పోస్ట్ ఆఫీస్ కి వెళితే టోకెన్ సిస్టం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు టోకెన్ ఉన్న వారికి ఆధార్ నమోద్ అని, ఆ తర్వాత వెళ్లిన వారికి టోకెన్స్ టైం అయిపోయాయని ఈ విధంగా ఇబ్బందులకు గురి అవుతున్న వృద్ధులు, చిన్న పిల్లలు, ప్రజలు ఈ పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గడువు పూర్తి అయ్యే లోపు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై ప్రజల తరపున రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో సీనియర్ న్యాయవాది షేక్ ఆజాద్ అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ రామకృష్ణ కి వినతి పత్రం అందజేయడం అందజేశారు. ఈ విషయం తెలుసుకొని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వర్మి కంపోస్టును స్థానిక రైతుల పంటల సస్యరక్షణకు వినియోగించండి



**గుడ్లవల్లేరు, మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా పంచాయితీ అధికారి డాక్టర్ జె.అరుణ బుధవారం గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీని సందర్శించారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు మండల అభివృద్ధి అధికారి టి. విజయ సారధితో కలసి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి, తయారు చేస్తున్న వర్మీ కంపోస్టును పరిశీలించి, వర్మిని స్థానిక రైతులకు పొలాల సస్య రక్షణకు వినియోగించవల సినదిగా కోరుతూ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు పనితీరును ప్రశంసించారు. అనంతరం గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీ కార్యాలయం లో మండలంలోని పంచాయితీ కార్యదర్శులతో ఇంటి పన్ను వసూలు, స్వర్ణ పంచాయితీలో వసూలు చేసిన ఇంటి పన్ను వసూలు, నమోదులపై సమీక్ష చేసారు. గ్రామ పంచాయితీలోని ఇండ్ల యజమానుల యొక్క ఆదార్ నెంబర్ ను సేకరించి స్వర్ణ పంచాయితీలో నమోదు చేయవలసినదిగా ఆదేశించారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా హరితరాయబారులతో సేకరించవలసినదిగా ఆదేశించారు. గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీలో శానిటేషన్ విధుల కార్యాచరణ ప్రణాళిక బోర్డును పరిశీలించిన డిపిఓ సంతోషం వ్యక్తం చేసారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో శానిటేషన్ యాక్షన్ ప్లాన్ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. అలాగే చంద్రాల గ్రామంలో గ్రామ పంచాయితీ ఏరియాలో గల స్కూల్‌లో విజిబుల్ అస్సెట్‌లో భాగంగా దాతల సహకారంతో ఆట వస్తువులను ఏర్పాటు చేసి,పార్క్ గా చేసియున్నందున, దాతలను, గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజేష్‌ను అభినందించారు. శేరీకలవపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో గల సచివాలయం ఎదురుగావున్న స్థలములో ఓపెన్ జిమ్ ఏర్పాటును పరిశీలించి గ్రామ పంచాయితీ సర్పంచ్ కొత్తూరు వెంకటలక్ష్మి, కార్యదర్శి సుధారాణి లను డిపిఓ అభినందించారు. కార్యక్రమంలో మండలంలోని కార్యదర్శులు పాల్గొన్నారు.







# ట్రాక్ అండ్ ట్రేస్ యంత్రాంగం అమలును స్వాగతించిన పీఎంఐ ఇండియా

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంటర్నేషనల్ కంపెనీకు భారతదేశంలోని అనుబంధ సంస్థ ఐపీఎం ఇండియా, ప్యాక్-లెవల్ ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని అమలు చేయాలనే భారతదేశం నిర్ణయాన్ని అక్రమ పొగాకు వాణిజ్యానికి వ్యతిరేకంగా మార్పుకు నాంది పలికే పేర్కొంది. అక్రమ వాణిజ్యాన్ని నియంత్రించే విధానాన్ని ఆధునికీకరించే దిశలో ఇది ఒక ప్రధాన అడుగు అని అభివర్ణఇంచింది. కేంద్ర వస్తువులు, సేవల పన్ను చట్టంలోని సెక్షన్ 148ఏ కింద ఆమోదం పొందిన ఈ సంస్కరణ, ఆదాయాన్ని రక్షించేందుకు, చట్టాన్ని కఠినంగా జారీ చేసేందుకు, భారతదేశంలో పొగాకు మార్కెట్‌కు ఎక్కువ పారదర్శకతను, బాధ్యతను తీసుకు వచ్చేందుకు ఒక సాహసోపేతమైన చర్యను సూచిస్తుంది. సిగరెట్ ప్యాక్‌లతో ప్రారంభించి, అక్రమ పొగాకు వ్యాపారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఒక తెలివైన, అధిక-ప్రభావ వ్యూహాన్ని ఎంచుకుంది. ప్రతిపాదిత యంత్రాంగం ప్యాక్‌లపై ప్రత్యేక గుర్తింపు గుర్తులను చేర్చే అవకాశం ఉంది. ఇది చట్టాన్ని జారీ చేసే సంస్థలకు పన్ను చెల్లించిన ఉత్పత్తుల నుంచిచట్టవిరుద్ధమైన ఉత్పత్తులను సులభంగా వేరు చేయడానికి వీలు కల్పిస్తుంది. రిటైల్ షెల్ఫ్‌లు, సప్లయ్ చైన్లు, క్షేత్రస్థాయి కార్యకలాపాల పర్యవేక్షణను బలోపేతం చేస్తుంది. ప్రతిపాదిత ట్రాక్ అండ్ ట్రేస్ యంత్రాంగం తక్షణ ప్రభావం కోసం రూపొందించిన ఆచరణాత్మక, వాస్తవ ప్రపంచ పరిష్కారం, మరింత ఆధునిక, సాంకేతికత ఆధారిత నియంత్రణ వ్యవస్థకు కీలకమైన పునాది కానుంది.

## 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఈ చలాన్

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో వాహనదారులకు పెండింగ్ చలాన్ లను చెల్లించు కార్యాలయం ఇప్పటి వరకు సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించేవారు. వాహనధారులకు/ ప్రజలకు పోలీస్ సేవలను చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు ఆదేశాల మేరకు ఈ చలాన్ కార్యాలయాన్ని ఆదునీకరించి సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ ఆవరణ నుండి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ కాంప్లెక్స్‌లో 3వ ఫ్లోర్‌లోనికి మార్చడం జరిగింది. ఈ కార్యాలయ సేవలు ఈ రోజు నుండి అందుబాటులో ఉంటుంది. వాహనధారులు/ ప్రజలు మీ వాహనాల ఈ చాలాన్లను చెల్లించడానికి వ్యాస్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఈ చలాన్ కార్యాలయ సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటారు. వాహనదారులు/ ప్రజలు మీ వాహనాల పెండింగ్ చలానాలను త్వరితగతిన చెల్లించి, అందరూ మోటారు వాహన చట్ట నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని తెలియజేసారు.

## ఘంటసాల సహకార కేంద్రంలో డిజిటల్ సేవలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాల సహకార సంఘం బ్యాంకులో డిజిటల్ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి కొణతం రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఘంటసాల శ్రీ జలదీశ్వర ప్రాథమిక సహకార బ్యాంకులో నగదు చెల్లించిన ఖాతాదారులు దోనేపూడి వెంకట రామకృష్ణ చౌదరికి డిజిటల్ బిల్లును పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు బండి పరాత్పరరావు చేతులు మీదగా బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు వేమూరి ప్రవీణ్, సిబ్బంది కె.నాంచారమ్మ, కె.శ్రీనివాసరావు, ఏబిబి మీనన్ పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులతో సాగు సుభిక్షం



**పెదపారుపూడి మే 21 మేజర్ న్యూస్ :** పచ్చిరొట్ట ఎరువులతో సాగు సుభిక్షమని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు అన్నారు. బుధవారం పెదపారుపూడి, యలమర్రు, వెంట్రప్రగడ రైతు సేవా కేంద్రాలలో రైతులకు జీలగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేశారు, మండలంలో రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి తమ తమ గ్రామాలలో వి ఏ ఏ లను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏలు జె.అజయ్ బాబు, ఎస్.రత్నజ్యోతి, రైతులు కూచిపూడి సుబ్బయ్య, కె. రామచంద్రరావు, గొరిపర్తి శీను, నగుళ్ల ధనంజయరావు, మాయల విజయబాబు, షేక్ అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## గుడ్లవల్లేరులో 2 అండర్ 2 ఓవర్ రైల్వే బ్రిడ్జిల మంజూరు

**మంజూరుకు కృషిచేసిన ఎంపీ బాలశౌరికి కృతజ్ఞతలు తెలిపిన ఎంఎల్ఏ రాము**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గంలో రైల్వే గేట్ల సమస్యల శాశ్వత పరిష్కారానికి 400 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలు, స్థానిక సానుకూలతలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని 8 గేట్ల వద్ద ఆర్.ఓ.బి, ఆర్.యు.బిల నిర్మాణ ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆర్ఓబి, అండర్ బ్రిడ్జి, డోకిపర్రు గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి, వడ్లమన్నాడు గేటు వద్ద అండర్ బ్రిడ్జి, గుడివాడలో మరో 4 ప్రాజెక్టులు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఇవే కాకుండా ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాము తెలియచేశారు.

## నేడు గుడ్లవల్లేరులో "హనుమాన్ జయంతోత్సవం"

**శ్రీ వీరాంజనేయ యూత్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు, గ్రామోత్సవం**



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మే 22 గురువారం ఉదయం గం,, 10.30 ని,,లకు గుడ్లవల్లేరు పశువుల సంత(ఐటిఐ కాలేజ్) వద్ద పోల్ రాజ్ కాలువగట్టుపై గల శ్రీ వీరాంజనేయ స్వామి మందిరం వద్ద "హనుమాన్ జయంతి" నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆరేపల్లి చిన్న వెంకటేశ్వరరావు, రమాదేవి దంపతులచే విఘ్నేశ్వర పూజ, పంచామృతాలతో అభిషేకాలు, స్వామివారికి అష్టోత్తర, సింధూర సహిత నాగవల్లి సహస్రనామార్చన, నీరాజ మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగము జరుపబడునని శ్రీ వీరాంజనేయస్వామి మందిర భక్త బృంద నిర్వాహకులు (శ్రీ వీరాంజనేయ యూత్) తెలిపారు. అలాగే సాయంత్రం గం.3.30 ని.లకు శ్రీ వీరాంజనేయస్వామి గ్రామోత్సవం (ఊరేగింపు) కార్యక్రమం జరుగుతుందని, కావున భక్తులు అందరూ ఈ పూజా కార్యక్రమాలలో, గ్రామోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీవీరాంజనేయస్వామి అనుగ్రహమునకు పాత్రు లు కాగలరని కోరుతూ భక్తులకు శ్రీవీరాంజనేయ యూత్ ఆహ్వానం పలుకుతోంది.

## కంచికచర్ల ఎక్సైజ్, ఎమ్మార్వో కార్యాలయాలలో యోగాసనాలు



**కంచికచర్ల మే 21 మేజర్ న్యూస్ :** మే 21 వ తేదీ నుండి జూన్ 21 వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్లో,ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం ఉదయం సర్కిల్ ఇన్స్పెక్టర్ అత్ర పున్నీసాబేగం, ఇన్చార్జి తాసిల్దార్ వేమూరి మానస ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ ప్రాణాయామం క్రమం తప్పకుండా పాటిస్తే ఎటువంటి వ్యాధులైన దరి చేరవని,యోగాసనాలు ద్వారా ఆరోగ్యం బాగుంటుందన్నారు.ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా యోగాను క్రమం తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ గాలిబ్ సాహెబ్, సిబ్బంది, ఆర్ ఐ, వీఆర్వోలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకంలో ఉచితంగా పండ్ల తోటల పెంపకం

**కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా రైతులను ప్రోత్సహించండి**

**ఉద్యాన పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయాలు**

**పశుగ్రాసం పెంపకంపైనా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 21, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకం ఆసరాతో ఉచితంగా పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టవచ్చని.. ఈ కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశ.. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకంతో పాటు పశుగ్రాసం పెంపకానికి సంబంధించిన సమాచారంతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఉద్యాన పంటల ద్వారా రైతులకు మెరుగైన ఆదాయాలు లభిస్తాయని, ఈ నేపథ్యంలో అన్నదాతలను ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా ఉద్యాన పంటల సాగు చేపట్టేలా చేయిపట్టి నడిపించాలన్నారు. మామిడి, జామ, నిమ్మ, సపోట, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి, ఆయిల్‌పామ్, ఆపిల్ బేర్, మునగ, మల్లి, గులాబి తోటల పెంపకానికి సన్న-చిన్నకారు రైతులు (ఐయిదెకరాల లోపు) అర్హులన్నారు. ఉదాహరణకు మామిడికి ఎకరానికి వివిధ రూపాల్లో రూ. 1,09,950 సాయమందుతుందన్నారు. అదేవిధంగా జామకు ఎకరానికి రూ. 1,46,971 మేర సాయమందుతుందని వివరించారు.

ఎకరంలో 1,600 మల్లె మొక్కల పెంపకానికి దాదాపు రూ. 1,85,396 సహాయం అందించడం జరుగుతుందన్నారు. పశువులు కలిగిన సొంత భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు పశుగ్రాసం పెంపకాన్ని కూడా చేపట్టవచ్చని.. 0.50 ఎకరాలో పశుగ్రాసం పెంపకానికి రూ. 32,992 ఖర్చువుతుందని అంచనా వేయగా.. వివిధ పనులకు ఈ మొత్తం మెటీరియల్ లేదా వేజ్ కాంపొనెంట్‌గా అందించడం జరుగుతుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, వితంతు, విభిన్న ప్రతిభావంతులైన రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, 10 సెంట్ల నుంచి 50 సెంట్ల వరకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఎంపీడీవో లేదా ఉపాధి హామీ ఏపీవో లేదా గ్రామ సచివాలయ ఉద్యాన అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లను సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. వ్యవసాయ, ఉద్యాన రైతులు కూడా లబ్ధిదారులను గుర్తించాలని ఆదేశించారు. ఉద్యాన తోటలకు ఉపయోగపడేలా పంట కుంటలు నిర్మాణాలను చేపట్టాలని, తద్వారా మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు ఇవి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏడీఏ అనిత, డ్వామా జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉష తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు







**పామర్రు మే 21 మేజర్ న్యూస్ :** పామర్రు పట్టణములో నూతనంగా నిర్మాణం అయిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తొలి రోజు బుధవారం మహాగణపతి పూజ, యాగ సంకల్పం, రక్షాబంధనం, వాస్తు హోమం, సూత్రవేష్టనం, అఖండదీప స్థాపన, అంకురార్పణముతో ప్రారంభమయ్యాయి. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ వేదాచార్యులు చలమచర్ల మురళీకృష్ణమాచార్యులు, ఆయన శిష్య బృందం ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తాదులు అయ్యప్ప స్వామి ఆలపించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. దాతలు, అయ్యప్ప భక్తులు, పట్టణ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాహకులు కీర్తిశేషులు తాడిశెట్టి పూర్ణయ్య - వెంకటేశ్వరమ్మ కుమారుడు కీర్తిశేషులు నాగేశ్వరావు (పాము) వంశీయుల కుటుంబ సభ్యులు తాడిశెట్టి వెంకట బాలసుబ్రమణ్యేశ్వరరావు - ఉమాలక్ష్మి, సాంబశివరావు - పద్మజ, సత్యనారాయణ - ఉషారాణి, మధుశేఖర్ - దివ్యభారతి దంపతులతో పాటు గ్రామ ఉపసర్పంచి దేవిరెడ్డి వెంకట బాలవెంకటేశ్వరరెడ్డి, వార్డు సభ్యులు అల్లంశెట్టి పవన్, బొగ్గరపు సాయిబాబు - సుభద్ర దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి వందలాదిమంది అయ్యప్ప భక్తాదులతో పాటు వల్లూరుపల్లి చక్రవర్తి గురు స్వామి, మాగంటి వెంకటరత్నం నాని గురుస్వామి, కలకండ అంజిబాబు గురుస్వామి, స్వర్ణ శివ గురుస్వామి, తాడిశెట్టి కుమార్ గురుస్వాములతో పాటు, పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పామర్రు - రిమ్మనపూడి ప్రధాన రహదారి దుస్థితి



**పామర్రు మే 21 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం రిమ్మనపూడి గ్రామంలోని చెరువును తవ్వి మట్టి అమ్ముకున్న మట్టి మాఫియా కనీసం రోడ్డుపై పడిన మట్టిని శుభ్రం చేయకపోవడంతో ఆ గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వేసవికాలంలో చెరువులోని మట్టిని తవ్వి అమ్ముకున్న కాంట్రాక్టర్లు కనీసం మట్టిని శుభ్రపరచకపోగా అలా వదిలేయడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పామర్రు నుండి తమ గ్రామానికి వచ్చే ప్రధాని రహదారి(తారు రోడ్డు) పై మట్టి పేరుకు పోయి వాహనాలు జారిపోయి పడుతున్నారని, ఈ కారణంగా పలువురికి ఇప్పటికే గాయాలయ్యాయని వాపోతున్నారు. మట్టి తోలకం పూర్తయ్యాక ట్రాక్టర్ బ్లేడుతో రోడ్డు శుభ్రపరచమని గ్రామస్తులు కోరినా కాంట్రాక్టర్ పెడచెవిన పెట్టడంతో తమకు ఈ దుస్థితి వచ్చిందని వారు పేర్కొంటున్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కనీసం స్పందించడం లేదని వాపోతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి గ్రామ పెద్దను ఈ విషయంపై ప్రశ్నించినప్పటికీ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని, ఇప్పటికే పలువురు గాయాలు పాలయ్యారని, ప్రాణాలు కోల్పోయినా తమ పరిస్థితి ఇంతేనా అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ట్రాక్టర్ బ్లేడుతో రోడ్డును శుభ్రం చేస్తే ఈ వర్షాలకు రోడ్డుపైనున్న మట్టి పూర్తిగా తొలగిపోయేదని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ రోడ్డును శుభ్రపరచాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## యోగ పై ప్రజలకు అవగాహన

**నందిగామ, జనవరి 21, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు నందిగామ మండలం తొర్రగుడిపాడు గ్రామపంచాయతీలో సర్పంచ్ చెరుకూరి హైమారావు అధ్యక్షతన యోగ మాసోత్సవంలో భాగంగా గ్రామ ప్రజలకు యోగ గురించి పబ్లిక్ కి అవేర్నెస్ కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మహమ్మద్ ఖాసిం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవడం లేదు



## పోలీసులు ప్రభుత్వానికి పావులుగా మారిపోయారు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి కోర్టులు మొట్టికాయలు వేస్తున్న పాలకులు బుద్ధి తెచ్చుకోవడం లేదని మాజీ శాసనసభ్యుడు మల్లాది విష్ణు ఎద్దేవా చేశారు. మాజీ శాసనసభ్యుడు సింహాద్రి రమేష్ బాబు స్వగృహంలో బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి యూనిట్ ను 2.40ని కొనుగోలు చేస్తూ విద్యుత్ ఒప్పందం కుదుర్చుకుంటే ఇప్పుడున్న కూటమి పార్టీలు నానా యాగీ చేశాయన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదే కరెంట్ ను 4.60 కు ఎలా కొనుగోలు చేస్తూ ఒప్పందం కుదుర్చుకుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఏపీలో ధాన్యాగారంగా పేరొందిన కృష్ణాజిల్లాలో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసేవారే లేరన్నారు. ఖరీఫ్, రబీలో పండించిన ధాన్యంను కొనుగోలు చేయక పోవడం వల్ల రోడ్లపై ఆరబోసి తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పారు. గతంలోవైఎస్సార్సీపీ ప్రభుత్వం బస్తా ధాన్యంను కల్లాల్లోనే రూ.2,200కు కొనుగోలు చేస్తే నేడు కూటమి ప్రభుత్వంలో రూ.1,600కు కొనుగోలు చేస్తుందన్నారు. టమేటా, చెరకు, మిర్చి, పొగాకు ఇలా ఏ పంట చూసినా మద్దతు ధరకు కొనేవారు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మల్లాది చెప్పారు. కూటమి ప్రభుత్వ వద్ద ముందస్తు ప్రణాళిక లేకపోవడమే ఈ దుసికి కారణమన్నారు. గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో నకిలీ విత్తనాలు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఎన్టీఆర్ జిల్లాలో చాలా చోట్ల రైతులు ఈ విధంగా నష్టపోయినా పట్టించుకున్న వారే లేరన్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తుందే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మల్లాది విమర్శించారు. మంగళవారం జరిగిన కేబినెట్ మీటింగ్లో పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కమిటీ వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముందస్తు ప్రణాళికలు లేకపోవడమే దీనికంతటికీ కారణమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని మల్లాది విష్ణు చెప్పారు. చట్టాలను రాజ్యాంగాన్ని కూటమి ప్రభుత్వం చేతుల్లోకి తీసుకుని ఇష్టాను సారంగా వ్యవహరిస్తుందన్నారు. పోలీసులు ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్నారని అందుకు తిరువూరు ఘటనే నిదర్శనమన్నారు. తిరువూరులో మొత్తం 20 కార్పొరేటర్లకు వైఎస్సార్సీపీ 17, టీడీపీ 3 ఉండగా వైఎస్సా ర్సీపీ నాయకులు, కార్పొరేటర్లను కూటమి నేతలు బెదిరించి అడ్డుకుంటున్న తీరు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చన్నారు. ఛైర్మన్ని ఎన్నుకునేందుకు విజయవాడ నుంచి తిరువూరు వెళ్ళకుండా వైఎస్సార్సీపీ కార్పొరేటర్లను టీడీపీ నేతలు, కార్యకర్తలు అడ్డుకోవడం ఏమిటని నిలదీశారు. గతంలో ఎన్న డూ ఈ విధమైన ఘటనలు జరగలేదన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టులు కూటమి ప్రభుత్వాన్ని, పోలీసులను హెచ్చరించినా, గడ్డిపెట్టినా బుద్ధి తెచ్చుకోవడం లేదన్నారు. వల్లభనేని వంశీ, నందిగం సురేష్, పోసాని కృష్ణమురిళితో పాటు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం, పోలీసులు చాలా దారుణంగావ్యవహరిస్తున్నారని చెప్పారు.గతంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి చేపట్టిన పనులన్నింటినీ కూటమి ప్రభుత్వం కాఫీ కొడుతుందని మల్లాది విష్ణు చెప్పారు. గతంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలపై ముందుగానే కేలండర్ విడుదల చేసిందన్నారు. ఏడాది నుంచి ఏమీ చేయకుండా ఊరుకుని ఇప్పుడు సంక్షేమ కేలండర్ ఇస్తామని కూటమి ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలేవీ అమలు చేయకపోవడంతో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో పూర్తిగా విఫలమైందని, ప్రజల ఆగ్రహం నుంచి దారి మళ్ళించేందుకు సంక్షేమ కేలండర్ అంటూ కొత్త నాటకానికి తెరతీస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్నీ పెంచేశారన్నారు. విద్యుత్ చార్జీలు, నిత్యావరసర వస్తువులు, నీటి పనులు, ఇలా అన్నీ పెంచేశారని, ఇప్పుడు తాజాగా ఆస్టిపన్ను పెంచేందుకు రంగం సిద్ధం చేశారని మల్లాది విష్ణు ఆరోపించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం వందకు ముప్పై మందికి కూడా ఇవ్వలేదన్నారు.ప్రజాసమస్యలపై వైఎస్సార్సీపీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. విద్యుత్ చార్జీల పెంపుని నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేశామని, కేసులు, దాడులకు భయపడే పార్టీ వైఎస్సార్సీపీ కాదని ఆయన స్పష్టం చేశారు. అమరావతి రాజధాని పేరుతో మరోసారి రైతులను మోసం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. గతంలో భూములు ఇచ్చిన రైతులకు దిక్కులేదని, మళ్ళీ ఇప్పుడు వేలాది ఎకరాలు భూసేకరణ అంటూ రైతులను మభ్య పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్సార్సీపీ నాయకులు రాజనాల మాణిక్యాలరావు, గరికపాటి కృష్ణారావు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణకు హోమియో మందుల పంపిణీ

**నందిగామ, మే 21, మేజర్ న్యూస్:** వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్త చర్యలు ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ బొందలపాటి నరసింహారావు సూచించారు.. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్లో బుధవారం వడదెబ్బ నివారణకు హోమియో మందుల పంపిణీ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని నందిగామ పట్టణ సిఐ వై వి ఎల్ వి నాయుడు ప్రారంభించారు. ఈ సంద`ర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు లైన్స్ క్లబ్ ప్రతినిధులు ప్రజలకు వడదెబ్బ నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రతినిధులు అమ్మినేని జ్వాల ప్రసాద్, టీ సీతారామయ్య,ఎం సీతారామయ్య, వై గాంధీ, మారం సత్యం, ఆర్ ఎల్ నరసింహారావు నూకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# అవనిగడ్డలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భారతరత్న దివంగతమాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజవర్గ ఇన్చార్జి అందే శ్రీరామ్ మూర్తి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరహరశెట్టి శ్రీమన్నారాయణ వంతెన సెంటర్లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నవభారత నిర్మాత భారతరత్న కాంగ్రెస్ నేత మాజీ ప్రధాని దేవంగత రాజీవ్ గాంధీ భారతదేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేశారన్నారు. శ్యామ్ పెట్రోడతో కలిసి ఐటి రంగంలో విప్లమానికి పునాదులు వేసిన వ్యక్తి నూతన విద్య విధానాన్ని 1986 ప్రవేశపెట్టారని ఓటు హక్కు వయోపరిమితి 21 నుండి 18 సంవత్సరాలు తగ్గించిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ని తీసుకొచ్చారని తన తల్లి తాత అనుసరించిన రాజనీతినే అనగా అలీనా విధానం విదేశాంగ విధానం ఆర్థిక విధానం చేపట్టి పేద జనోద్ధారణకై అనేక కార్యక్రమాలు అమలు చేశారన్నారు. ఆయన మరణం అనంతరం అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు బహుకరించబడిందని ఆయనను నేడు ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని ఉగ్రవాద నిరోధక దినోత్సవంగా ప్రపంచ దేశాలు అన్ని ముక్తకంఠంతో ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని



ప్రతిన పోయాయని ఆనాటి నుండి ప్రతి సంవత్సరం మే 21న అంతర్జాతీయ ఉగ్రవాద నిరోధక దినోత్సవంగా పాటించడం జరుగుతుందన్నారు. అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగాయలంక ఘంటసాల మండల పార్టీ అధ్యక్షులు అందే లెనిన్, లంకే ఆంజనేయులు, వర్మ,కాగితాల సుదర్శన్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన దంపతులకు ఆశీస్సులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో వివాహం జరుపుకున్న నూతన దంపతులను మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, విజయవాడ మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు లు ఆశీర్వదించారు. అవనిగడ్డ కు చెందిన కాశీభట్ల రాజశేఖర్ వివాహం బుధవారం ఉదయం జరగగా వివాహానికి హాజరైన సింహాద్రి రమేష్, మల్లాది విష్ణు లు నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు. వీరితోపాటు జడ్పిటిసి సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, గార్లపాటి గోపిలతో పాటు పలువురు ప్రముఖులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నేడు హనుమజ్జయంతి వేడుకలు





**కంచికచర్ల మే 21 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోనూ మండలంలోని గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయాలు వేడుకలకు ముస్తాబయ్యాయి. స్థానిక శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం హనుమాన్ చాలీసా పారాయణము జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు శ్రీ హనుమాన్ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అలయ కమిటీ వారు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ప్రధాన అర్చకులు తారంబాబు తెలిపారు. అలాగే స్థానిక శివాలయంలో వేంచేసి ఉన్న దాసాంజనేయ స్వామి దేవాలయం, పరిటాల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, గని ఆత్కూరు దక్షిణాముఖ దాస ఆంజనేయ స్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుండి స్వామివారి చాలీసా ప్రాపారాయణం,విశేష పూజలు నిర్వహించబడతాయని ఆయా దేవాలయాల అర్చకులు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు సేకరించి ప్రతి ఒక్కరు తరించవలసినదిగా వారు కోరారు.

## సత్యనారాయణస్వామి గుడికి దాతలు లక్ష విరాళం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరులోని రెండో అన్నవరంగా ప్రసిద్ధిచెందిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధికి దశావతారం నిమిత్తం హైదరాబాద్ వాస్తవ్యులు 50 వేల చొప్పున రెండు కుటుంబాలు లక్ష రూపాయలు కమిటీ పెద్దలు వల్లభనేని వెంకట్రావు తదితరులకు అందచేశారు. సిద్ధిరాం రేవనేశ్వర్, ఫణి శ్రీ మహిజ దంపతులు, కుమారులు అయాన్, వియాన్ లు 50 వేల రూపాయలు, అలాగే బండారు రాహుల్, వీణామాధురి దంపతులు, కుమారుడు అరుష్, కుమార్తె అదితి లు 50 వేల రూపాయలు విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు కొప్పురావూరి రవీంద్ర, మురాల నరేష్ పాల్గొన్నారు.





## రాయితీపై పశువుల దాణా పంపిణీ

**బంటుమిల్లి మేజర్ న్యూస్:** రైతులకు భరోసా ఇచ్చేందుకు పశువులకు రాయితీ పై దాణా అందిస్తున్నట్లు డీసీ చైర్మన్ బొర్రా.కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం అర్తమూరు గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల దాణా రాయితీపై రైతులకు పంపిణీ చేశారు. పశువులను పెంచే రైతులందరికీ రూ.1110 విలువైన దాణా బస్తాలను 50% రాయితీతో రూ.555 రూపాయలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో రైతుకు వంద కేజీల పశువుల దాణా అందించుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భూపతి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కాగిత బాలాజీ, నీటి సంఘం అధ్యక్షుడు కాగిత ర,వి ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ ఆదేశాలు అమలు చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విశ్వవిద్యాలయం నుండి అనుబంధ కళాశాలలకు వచ్చే ఆదేశాలకు వెంటనే స్పందించాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. బుధవారం కృష్ణా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛంద్రా, యోగాంధ్రా కార్యక్రమాలను షెడ్యూల్‌కు అనుగుణంగా క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, కృష్ణా విశ్వవిద్యాలయం రూపొందించిన అకడమిక్ క్యాలెండర్ ను ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రిన్సిపల్స్ లేవనెత్తిన పలు అంశాలపై స్పందించి నివృత్తి చేశారు. ఈ మీటింగ్ లో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు మట్టి ఖర్చులు అందజేత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో అకాల మరణం చెందిన 53 మంది టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు మట్టి ఖర్చుల నిమిత్తం కొల్లు ఫౌండేషన్ తరపున ఒకొక్క కుటుంబానికి రూ.5వేలు చొప్పున మంత్రి కొల్లు రవీంద్ర అందజేశారు. బుధవారం స్థానిక గోల్డ్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి మినీ మహానాడులో మంత్రి రవీంద్ర చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 181 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.5వేలు చొప్పున రూ.9.05లక్షలు అందజేసినట్టు మంత్రి రవీంద్ర తెలిపారు.

# బంగారు ఆభరణాల వ్యాపారుల కోసం హాల్మార్కింగ్ అవగాహన




**విజయవాడ, మే 21, మేజర్ న్యూస్ :** భారత జాతీయ ప్రమాణాల సంస్థ విజయ వాడ బ్రాంచ్ కార్యాలయం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాం డర్డ్స్ (బిఐఎస్ ) ఆధ్వర్యంలో కృష్ణ జిల్లా, మచిలీపట్నంలోని శ్రీ లక్ష్మీ నృసింహ వైశ్య సమాజంలో జ్యువెలర్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. తప్పనిసరి హాల్మార్కింగ్ పథకం యొక్క నియంత్రణ అవసరాలు, ప్రయోజనాల గురించి స్థానిక ఆభరణాల వ్యాపారులకు అవగాహన కల్పించడం, బి.ఐ.ఎస్ చట్టం, 2016 ప్రకారం మెరుగైన సమ్మతిని నిర్ధారించడంటంలో అవగాహన కల్పించటమే ఈ కార్యక్రమం లక్ష్యంగా ప్రేమ్ సజని పట్నాల శాస్త్రవేత్త–ఇ/డైరెక్టర్హెడ్ ఆధ్వర్యంలోఈ సదస్సు కు డిప్యూటీ డైరెక్టర్ డి. వివేక్ వర్ధన్, బి. మల్లేష్ హెచ్‌యంఏ నాయకత్వం వహించారు, వీరు అనేక ముఖ్య మైన అంశాలపై వివరించారు, వీటిలో 1. బంగారం, వెండి ఆభరణాల కోసం తప్పని సరి హాల్మార్కింగ్ పథకం యొ క్క నిబంధనలు, అమలు. 2. బి ఐ ఎస్ చట్టం, 2016 ప్రకారం హాల్మార్కింగ్ ఆదేశాలను ఉల్లంఘించడం వల్ల కలిగే చట్టపరమైన చిక్కులు, ఇందులో లక్ష రూపాయల జరిమానాలు లేదా 1 సంవత్సరం జైలు శిక్ష లేదా రెండూ ఉంటాయి. లైసెన్స్/రిజిస్ట్రేషన్ రద్దు, ప్రాసిక్యూషన్. 3. బంగారం, వెండి వస్తువులకు సంబంధించిన భారతీయ ప్రమాణాల అవలోకనం. 4. హాల్మార్క్ చేసిన ఆభరణాలను ధృవీకరించడానికి, ఉల్లంఘనలను నివేదించడానికి శక్తివంతమైన వినియో గదారు సాధనం అయిన బి ఐ ఎస్ కేర్ మొబైల్ యాప్ యొక్క ప్రదర్శన, ప్రచారం. ఆండ్రా యిడ్, ఐఓఎస్ ప్లాట్ఫామ్లలో ఉచితంగా లభించే బి ఐ ఎస్ కేర్ యాప్, వినియోగదారులు హెచ్‌యుఐడీ (హాల్మార్కింగ్ యూనిక్ ఐడెంటిఫికేషన్) ద్వారా హాల్మార్క్ చేసిన ఆభరణాల ప్రామాణికతను ధృవీకరించడానికి అనుమతిస్తుంది. మచిలీపట్నం నుండి దాదాపు 50 మంది ఆభరణాల వ్యాపారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం చాలా ఇంటరాక్టివ్గా ఉంది, సమ్మతి, వినియోగదారుల రక్షణ చర్యలపై వాటాదారులకు అవగాహన కల్పించడానికి బిఐఎస్ తీసుకున్న చొరవను పాల్గొనేవారు ప్రశంసించారు. అవగాహన డ్రైవ్ బంగారం, వెండి ఉత్పత్తులలో నాణ్యత, భద్రతను నిర్ధారించడంలో బి ఐ ఎస్ యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, అదే సమయంలో జ్ఞానం, డిజిటల్ సాధనాల ద్వారా వినియోగదారులు, ఆభరణాల వ్యాపారులు ఇద్దరినీ శక్తివంతం చేస్తుంది అనిప్రేమ్ సజని పట్నాల శాస్త్రవేత్త–ఇ/డైరెక్టర్ హెడ్ వివరిస్తూ అన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది

### రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొలు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం నగరంలోని 38వ వార్డులో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పట్టణ ఆరోగ్య కేంద్రం భవనానికి రాష్ట్ర మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రధానంగా ప్రజల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందన్నారు. ఈ ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్న ప్రదేశం 500 గజాల ప్రభుత్వ స్థలమని, గతంలో అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి ఉన్నప్పుడు పెద్ద ఎత్తున అడ్డుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టామని, ఈ కేంద్రం నిర్మాణం పూర్తయితే ఇక్కడ పరిసర ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి ముఖ్యంగా డయాలసిస్ రోగులకు చాలా ఉపయోగపడు తుందన్నారు. ఆర్మచిలీపట్నంలోని వైద్య కళాశాల అనుసంధానంగా ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామన్నారు. వైద్య కళాశాలలో ఫిజికల్ ఫిట్నెస్ కేంద్రం ఏర్పాటుకు 12 కోట్ల రూపాయల వ్యయంతో టెండర్లు పిలిచామని త్వరలో పనులు మొదలవుతాయన్నారు. పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఉందనిబందరు పట్టణం ప్రముఖ ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి 3 కోట్ల రూపాయలను ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు అందజేశామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తయ్యాక పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, డిఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, మునిసిపల్ డి. ఈ. కుబియా నాయక్, ఏఈ రాజేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ, బుల్లయ్య, పీవీ గజేంద్రరావు, ఆనంద్ తదితర అధికారులు, అనధికారులు, వైద్య ఆరోగ్య మున్సిపల్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా సాధనతో ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** యోగా సాధనతో ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, యోగ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యులై ఆరోగ్యవంతులు కావాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పిలుపునిచ్చారు. రానున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో బుధవారం ఉదయం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర 2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత జాతీయ, అంతర్జాతీయ యోగా పోటీలలో బంగారు పతకం సాధించిన శిరీష ఆధ్వర్యంలో నిర్ణీత ప్రోటో కాల్ ప్రకారం వజ్రాసనం,తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, ఉష్ట్రాసనం, శశాంకాసనం, మకరాసనం, భుజంగాసనం, సేతుబందాసనం, ఉత్థాన పాదాసనం, పవనముక్తాసనం, అమృతాసనం వంటి ఆసనాలు, కపాల భాతి, నాడీ శోధన,శీతలి, భ్రామరి ప్రాణాయామాలు అందరిచేత చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే జూన్ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు బుధవారం యోగాంధ్ర 2025 కార్యక్రమం ప్రారంభించామని, జూన్ 21వ తేదీ వరకు నెలరోజులపాటు జిల్లాలో యోగా పోటీలు తదితర పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యోగా సాధన వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా మనసుతో శరీరం అనుసంధానం కావడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ప్రశాంతమైన జీవనం సాగించవచ్చున్నారు. యోగ కార్యక్రమాలను ఆయుష్ శాఖ వివిధ యోగా సంఘాల సహకారంతో జిల్లా



స్థాయిలోనే కాకుండా మండల, గ్రామస్థాయిలో కూడా నిర్వహిస్తామని, యోగ గురువులు వారి శిష్య బృందంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ యోగ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి సెలవులు అయ్యాక కళాశాలలు, పాఠశాలల్లో కూడా ఈ యోగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే జూన్ 21వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల మందితో యోగా కార్యక్రమం నిర్వహించాలని,తలపెట్టిందన్నారు. జిల్లాలో ఆరోజున మంగినపూడి బీచ్ లో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం యోగా కార్యక్రమాలు నెల రోజులు



చేస్తున్నప్పటికీ అంతటితో ఆపకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధతో తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగా సాధన చేయాలన్నారు. ఈ యోగ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములై. ఆరోగ్యవంతులు కావాలన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షణ తరగతులు నిర్వహించిన శిరీషను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్డిఓ కే స్వాతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, జిల్లా విద్యాధికారి రామారావు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, డీఎస్పీ సిహెచ్ రాజా, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, ఆయుష్ శాఖ సీనియర్ వైద్యాధికారి జావేద్ ఖాన్, డాక్టర్ భాగ్యలక్ష్మి, యోగా గురువులు గురునాథ బాబు, చింతయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది

మచిలీపట్నం మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యబద్ధమైన సిద్ధాంతాలు, విధివిధానాలు, గత 44 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని కాపాడుతున్నాయని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమంలో మాట్లాడారు. తెలుగు ప్రజల కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీ స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలి. రాష్ట్రంలో అనేక రాజకీయ పార్టీలు ఏర్పడినప్పటికీ.అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది మాత్రమే. నాడు ఏ ఆశయాలతో పార్టీని స్థాపించారో.. తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగుదేశం నిలిచే ఉంటుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వాలు నమోదు చేసుకుని, సంస్థాగతంగా పార్టీ కమిటీలు నిర్మించుకుంటున్నాం. గ్రామస్థాయిలో ఉన్న కమిటీల ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణం చేసుకుంటున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కోటి సభ్యత్వాలతో సరికొత్త రికార్డులు సృష్టించాం. రాజకీయ నాయకుల కారా?నా తెలుగుదేశం పార్టీ. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి ఒకప్పుడు మన పార్టీలో కార్యకర్త నుండి ఎదిగిన వారే. తెలుగు జాతిని ప్రపంచ పటంపై అగ్రస్థానంలో నిలిపించడాలనే లక్ష్యంతో చంద్రబాబు శ్రమించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడకు వెళ్లినా ఐటీలో మన తెలుగు వారు అగ్రస్థానంలో ఉన్నారు. 42 సం.లుగా తిరుగులేని నాయకత్వంతో ముందుకు వెళ్తున్నాం. కొత్త ఆలోచనతో కుటుంబ సాధికార సారధుల్ని నియమించుకుని పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసుకుంటున్నాం. ఈ వ్యవస్థను పటిష్టపరచుకుంటే.. 2029 ఎన్నికల్లో 100 % స్ట్రైక్ రేట్ సాధిస్తాం. 2014 లో గెలిచిన తర్వాత ఈ విధానాన్ని అమలు,చేయాలనుకున్నప్పటికీ కుదరలేదు. ఫలితంగా 2019లో ఓటమి పాలై రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసుకున్నాం. కుట్రలు కుతంత్రాలు, అరాచకాలకు పాల్పడ్డారు. ఎన్ని కేసులు పెట్టి వేధించినా.తెలుగుదేశం పార్టీ నాయకులు చెక్కు చెదరకుండా నిలబడ్డారు. అక్రమ కేసులో నన్ను అరెస్టు చేసి జైల్లో పెట్టినపుడు.. పార్టీ కార్యకర్తలు అందించిన భరోసా ఎప్పటికీ మరచిపోలేను. పైగా భారీ మెజార్టీతో విజయం సాధించాం. పార్టీ నిర్మాణం నుండి కార్యక్రమాల వరకు అన్నింటా కార్యకర్తలకు గౌరవం ఇస్తున్నారు. కష్టబడి పని చేసిన వారు ఎక్కడున్నా పదవులిచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. నాడు కొనకళ్ల నారాయణరావుకి, బచ్చుల అర్జునుడు, నడకుదిటి నరసింహరావు ఇలా ఎంతోమంది ఈ ప్రాంత నాయకులకు పిలిచి గౌరవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే.గత ఐదేళ్ల సంక్షేమం పేరుతో చేసిన దోపిడీని గుర్తించి.. జగన్ రెడ్డిని ఇంటికి పంపించారు. వైనాట్ 175 అన్న వారిని తన్ని తరిమేశారు. ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వాన్ని 93 శాతం స్ట్రైక్ రేట్ తో గెలిపించుకున్నారు. అమరావతి, పోలవరం పనులు ప్రారంభించుకున్నాం. గుంతల మయమైన రోడ్లను అభివృద్ధి చేసుకున్నాం. గ్రామ గ్రామానా సిమెంటు రోడ్లు నిర్మించుకున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. హామీ మేరకు ఏప్రిల్ నుండే అమలు చేస్తూ రూ.4000 చొప్పున అందిస్తున్నాం. మూడు గ్యాస్ సిలిండర్ల హామీని అమలు చేశాం. భూముల్ని దోచుకోవడానికి జగన్ రెడ్డి చేసిన కుట్రల్ని భగ్నం చేసి.. భూ భక్షక చట్టాన్ని రద్దు చేశాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత బస్సు పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నాం. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలనే లక్ష్యం నిర్దేశించుకున్నాం. కేంద్రం నుండి మూడు విడతల్లో రూ.6000 వస్తే, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.14వేలు ఇవ్వబోతున్నాం.

ప్రజాస్వామ్య బద్ధంగా నడచుకుంటున్న ప్రభుత్వంపై జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడు. కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇందుకు రోడ్డు ప్రమాదాన్ని కూడా తెలుగుదేశం పార్టీకి ఆపాదించేందుకు ప్రయత్నించి భంగపడ్డాడు. మరోవైపు వక్ఫ్ బిల్లు విషయంలో డబుల్ గేమ్ ఆడాడు. లోక్ సభలో బిల్లును వ్యతిరేకించి, రాజ్యసభలో మద్దతిచ్చాడు. ఏపీలో బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు మాట్లాడాడు. జగన్ రెడ్డి కుట్రలన్నింటినీ ప్రజలకు తెలియజేయాలి.2024 ఎన్నికల్లో గెలవడం కాదు మరో 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా మాత్రమే అభివృద్ధిని సాకారం చేసుకోగలం.విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారు. అమరావతి పునఃప్రారంభ పనులకు వచ్చినపుడు రూ.60 వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. మళ్లీ జూన్ 21న యోగా డే వేడుకలు, శ్రీశైలంలో అభివృద్ధి పనులకు రాబోతున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లాలి.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి.

మన కష్టంతో తెచ్చుకున్న బందరు పోర్టును 2026లో ప్రారంభించుకోబో తున్నాం. ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని పూర్తి చేయనున్నాం. ఇప్పటికే ఉగాది నాడు టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించాం. మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నాం. ఎంఎస్ఎంఈ పార్కుల్ని ఏర్పాటు చేసి మన బందరు పిల్లలకు స్వయం ఉపాధి కల్పిస్తాను. ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం కూడా ప్రణాళికలు రచిస్తున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలను కూడా లబ్దిదారులకు అందిస్తున్నాం. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందిస్తాం. సాధారణ మరణాలకు కూడా రూ.5000 వరకు ఆర్థిక సాయం అందిస్తున్నాం.

స్థానిక సంస్థల ఎన్నికల్లో మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ 50 డివిజన్లను, 39 గ్రామ పంచాయతీలను ఏకపక్షంగా గెలిచేలా కార్యకర్తలు పని చేయాలి. పొత్తులో ఏ డివిజన్ ఏ పార్టీ అభ్యర్థికి కేటాయించినా.. అందరూ కలిసి పని చేయాలి. గెలిపించుకోవాలి. మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి చేయాలనుకున్నా.. వైసీపీ నేతలు అడ్డుకుంటున్నారు.ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్న మహానాడుకు మచిలీపట్నం నుండి తరలి రావాలి. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కూడా భాగస్వాములు కావాలి. జూన్ 6, 7, 8 తేదీల్లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మచిలీపట్నంలో మసులా బీచ్ ఫెస్ట్ 2025 ఏర్పాటు చేస్తున్నాం. మచిలీపట్నాన్ని పర్యాటక రంగంలో అగ్రస్థానంలో నిలిపేలా మసులా బీచ్ ఫెస్ట్ నిర్వహిస్తున్నాం.మనం అధికారంలో ఉన్నపుడు నీతి నిజాయితీతో అడుగులు వేసినపుడు మాత్రమే ప్రజలకు సేవ చేసే అవకాశం మరళా మరళా వస్తుంది. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా ఒకే నినాదంతో పని చేయాలని మంత్రి సూచించారు.

# గుడివాడలో 8 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.400కోట్లు మంజూరు





పామర్రు మే 21 మేజర్ న్యూస్ : గుడివాడలో రైల్వే గేట్ల సమస్యల శాశ్వత పరిష్కారానికి 400 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలు, స్థానిక సానుకూలతలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని 8 గేట్ల వద్ద ఆర్.ఓ.బి, ఆర్.యు. బి ల నిర్మాణ ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. రైల్వే గతి శక్తి పథకంలో భాగంగా మంజూరైన 400 కోట్ల నిధులతో చేపట్టనున్న నిర్మాణాలపై రైల్వే, నేషనల్ హైవే, రెవెన్యూ, మోర్తు శాఖల అధికారులతో గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆర్డీవో బాలసుబ్రమణ్యం బుధవారం ఉదయం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రైల్వే గేట్ల వద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, తదితర ఇబ్బందులను రెవెన్యూ, జాతీయ రహదారుల విభాగం అధికారులు గూగుల్ మ్యాప్ ద్వారా వివరించారు. గేట్ల వద్ద ఆర్ఓబి, అండర్ బ్రిడ్జి ల నిర్మాణాలకు ఉన్న అను కూలతలు రైల్వే శాఖ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణానికి డీపీఆర్ ల సిద్ధంగా ఉన్నాయని, రైల్వేలోని వివిధ శాఖల అధికారులు ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిశీలన తదితర అంశాలను ఎమ్మెల్యే రాము, అధికారులకు ఆయన వివరించారు. ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు జరగాలని, నిర్మాణాల అనంతరం ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సమా వేశంలో అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న రైల్వే గేట్ల సమస్యల పరిష్కారానికి ఎంపీ వల్లభనేని బాలశౌరితో కలిసి కృషి చేస్తున్నామన్నారు. తాము చేసిన కృషి ఫలించిందని నియోజకవర్గంలో 8 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి రైల్వే బోర్డు 400 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు. మంజూరైన నిధులతో చేపట్టనున్న నిర్మాణాలపై సమావేశంలో చర్చించి ఓ నిర్ణయం తీసుకున్నామన్నారు.



**8-చోట్ల నిర్మాణాలకు నిర్ణయం....**

గుడివాడ పట్టణంలోని బేతవోలు - ధనియాల పేట గేట్లను కలుపుతూ వై జంక్షన్ బ్రిడ్జి, మందపాడు రైల్వే గేటు వద్ద ఐ ఆకారంలో అండర్ బ్రిడ్జి నిర్మాణానికి నిర్ణయించామన్నారు. అదేవిధంగా కేటీఆర్ కళాశాల రోడ్డులో గల గేటుపై ఆర్ఓబి నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చినా స్థానిక పరిసరాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణానికే మొగ్గు చూపుతున్నామన్నారు. రూరల్ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో గల గేటు వద్ద రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పొలాలకు రోడ్డు, మోటూరు రైల్వే గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆర్ఓబి, అండర్ బ్రిడ్జి, డోకిపర్రు గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి, వడ్లమన్నాడు గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు చెప్పారు. ఇవే కాకుండా ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ ప్రాజెక్టులు మంజూరు కావడం శుభదినమని, గుడివాడ అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ఈ మెగా ప్రాజెక్ట్ రావడంలో కృషిచేసిన ఎంపీ బాలశౌరికి గుడివాడ ప్రజల తరఫున ఎమ్మెల్యే రాము హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టులు త్వరగతిన కార్యరూపం దాల్చేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపీ ఎస్ డబ్ల్యు సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ డిఎస్పి వి. ధీరజ్ వినీల్, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఎన్.హెచ్.ఎ. డి ఈ సత్యనారాయణ, ఏ.ఈ శరత్ చంద్ర, కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు నిరంజనరావు, ఆర్.అండ్.బి డిఇఇ కామేశ్వర రావు, మోర్తు శాఖ అధికారి వెంకట్, టూ టౌన్, రూరల్ సీఐలు నాగ దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు, రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బి, సర్వే, మోర్తు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జూన్ నెల 5వ తేదీ నుండి మసుల ఫెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

మచిలీపట్నం మంగినపూడి బీచ్‌ను శాప్ చైర్మన్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడ జరుగుతున్న స్వాగత తోరణం ఏర్పాట్లను రేఖా చిత్రపటం ద్వారా ఏ ఏ కార్యక్రమాలు ఎక్కడ నిర్వహిస్తున్నారు తదితర వివరా లను శాప్ చైర్మన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సముద్ర తీరం వెంబడి పర్యటించి జల క్రీడలు నిర్వహించే ప్రదేశం పరిశీలించి, క్రీడ లు జరిగే సమయంలో దాదాపు 8,000 మంది దాకా ప్రజలు వీక్షించేందుకు వీలుగా తగిన గ్యాలరీలు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టం, ఎలాంటి ప్రమాదా లు జరగకుండా రక్షణ వలయాలు మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని చైర్మన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో మచి లీపట్నం అన్నిటికి ప్రధాన కేంద్రంగా ఉంటూ దేదీప్యమానంగా వెలుగొందిం దన్నారు. దురదృష్టవశాత్తు, వెనుకబడుతూ వచ్చిందన్నారు.2014-19 లో పూర్వవైభవాన్ని తీసుకొని రావడానికి అప్పటి రాష్ట్ర క్రీడలు యువజన శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మరలా నేడు మంత్రిగా బాధ్యతలు చేపట్టాక పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను వచ్చే జూన్ నెల 5న పెద్ద ఎత్తున ప్రారంభించేందుకు మంత్రి సన్నాహాలు చేస్తున్నారన్నారు.తద్వారా మచిలీపట్నంను మంచి పర్యాటక సాంస్కృతిక ఆధ్యాత్మిక క్రీడా పరంగా అన్ని విధాల అభివృద్ధి చేయాలని మంత్రి ఆలోచిస్తున్నారన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా కెనోయింగ్, కయా కింగ్ వంటి జల క్రీడలు, బీచ్ కబడ్డీ, వాలీబాల్ వంటి పోటీలు నిర్వహించాలని మంత్రి సూచించారన్నారు. వారి సూచన మేరకు బీచ్ ను సందర్శించామని, ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించామని దేశంలోనే ఉత్తమమైన బీచ్ ఉత్సవాలు గా నిర్వహించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.ఈ ఉత్సవాలకు మసుల ఫెస్ట్25 నామకరణం చేశారని త్వరలో డాల్ఫిన్ లోగోను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు గుర్తుగా ఈ చిహ్నాన్ని మలిచారన్నారు.అంతేకాకుండా అమరావతికి ముఖద్వారంగా నిర్మిస్తున్న శాశ్వత తోరణం ఆకృతి చాలా బాగుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన లకు అనుగుణంగా చారిత్రాత్మక తోరణం రూపుదిద్దు కోవడం సంతోషదాయక మన్నారు. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా సాంస్కృతిక, పర్యాటక రంగాలలో ఉన్న ప్రముఖులను ఈ ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నామన్నారు. తద్వారా మచిలీపట్నం ప్రాముఖ్యత దేశవ్యాప్తంగా విస్తరించే పరిస్థితి ఉందన్నారు. మన రాష్ట్రానికి అతి పెద్ద సంపద సముద్ర తీరమని ఈ తీర ప్రాంతాన్ని ఎలా ఉపయోగించుకోవాలని, ఎలా ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని, పర్యాటక రంగాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి ఆలోచిస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా ఉత్తమ క్రీడలు ముఖ్యంగా బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, కెనోయింగ్, కయాకింగ్ జల క్రీడలు పెడల్ బోట్, డ్రాగన్ బోట్ వంటి నీటి పోటీలు నిర్వహిస్తామన్నారు. అందరినీ సమన్వయం చేసుకొని సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ పర్యటనలో శాప్ చైర్మన్ వెంట మెప్మా పీడీ సాయిబాబు,డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, విజయవాడ క్రీడల అధికారి కోటేశ్వరరావు, తహసీల్దారు హరినాథ్, జల క్రీడల జిల్లా అధ్యక్షులు దావులూరి సురేంద్రబాబు, ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న సివిల్స్ ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**10,381 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు 25 కేంద్రాల్లో ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 21, మేజర్ న్యూస్ :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఈ నెల 25న దేశవ్యాప్తంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్‌లో యూపీఎస్సీ ప్రిలిమ్స్ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అత్యంత ప్రతిష్ఠాత్మక సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. జిల్లాలో 25 కేంద్రాల్లో 10,381 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయాలని.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభ్యర్థులు పరీక్ష రాసేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ నెల 25న ఆదివారం ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు మధ్యాహ్నం 2.30 గం. నుంచి 4.30 గం. వరకు రెండు సెషన్లలో పరీక్ష జరగనుందన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి లోకల్ ఇన్‌స్పెక్టింగ్ కమ్ లైజన్ ఆఫీసర్, రూట్ అధికారులు, సూపర్‌వైజర్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా సిబ్బంది తదితరులను నియమించినట్లు వెల్లడించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్ఆర్‌టీసీ, మునిసిపల్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షను విజయవంతంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం సూపరింటెండెంట్ సలీమ్, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, లైజనింగ్ అధికారులు, సహాయ లైజనింగ్ అధికారులు, వెన్యూ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజలు భాగస్వామ్యం కావాలి

- **పాత భవనాల్లోని వైరింగ్ పటిష్టత ఆధారంగా విద్యుత్ ఉపకరణాలు వినియోగించాలి**
- **ప్రతి గదికి ఎంసీబీలను ఏర్పాటు చేసుకోవాలి**
- **ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలి**
- **స్మోక్ డిటెక్టర్లను, ఎగ్జాస్ట్ ఫ్యాన్ లు ఏర్పాటు చేసుకోవాలి**
- **ప్రతి భవనానికి కచ్చితంగా బ్రీతింగ్ బాల్కాని ఉండాలి**
- **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్**



**విజయవాడ బ్యూరో, మే 21, మేజర్ న్యూస్ :** వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని ప్రజలు కూడా అగ్ని ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ డి.జి. మాదిరెడ్డి ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పెద్ద పెద్ద నగరాల్లోని ఓల్డ్ సిటీల్లో అనుకోని అగ్నిప్రమాదం సంభవిస్తే ప్రమాద స్థాయి ఎక్కువగా ఉంటుందని, రహదారులు ఇరుకుగా ఉండటం, షాపుల పై అంతస్తుల్లో నివాస గృహాలు ఉండటం ఇలా పలు కారణాలు ఉంటున్నాయన్నారు. ఉదాహరణకు ఇటీవల హైదరాబాద్ ఛార్మినార్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో మృతుల సంఖ్య అధికంగా ఉండటానికి కూడా ఇవే కారణాలుగా స్పష్టమవుతున్నాయన్నారు. మన రాష్ట్రంలోనూ విజయవాడ, విశాఖ, తిరుపతి తదితర పెద్ద పట్టణాల్లో సైతం ఈ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. కావున ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించిన వారిమవుతామని వివరించారు.

పాత భవనాల్లోని విద్యుత్ వైరింగ్ ఇప్పుడు మనం వాడుతున్న విద్యుత్ ఉపకరణాల లోడ్ ను తట్టుకునే విధంగా మార్పు చేసుకోవాలని కోరారు. దీంతో షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలను సగానికి పైగా తగ్గించవచ్చన్నారు. నూతన భవనాల్లో, పాత భవనాల్లో ఎఫ్ఆర్ఎల్ఎస్ వైర్‌ను వాడటం వల్ల అధిక ప్రయోజనం ఉంటుందన్నారు. అలాగే ప్రతి గదికి మైక్రో సర్క్యూట్ బ్రేకర్స్ (ఎంసీబీ)లను ఏర్పాటు చేసుకోవాలని, ఎసీలను బిగించే సమయంలోనే వైర్ కెపాసిటీని ఒక సారి పరిశీలించాలని, అలాగే ప్రతి భవనానికి ఎర్తింగ్ చేయించుకోవాలని కోరారు. తక్కువ ఖర్చుతో వీటిని అమర్చుకుంటే నిశ్చింతగా ఉండచ్చని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ లేదా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువగా పొగ కమ్ముకోవడంతో ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని, కావున ప్రతి గృహంలో స్మోక్ మేనేజ్ మెంట్ లో భాగంగా స్మోక్ డిటెక్టర్లు, ఎగ్జాస్ట్ ఫ్యాన్ లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి గృహానికి బ్రీతింగ్ బాల్కానీ ఏర్పాటు చేసుకుంటే అధిక ఫలితం ఉంటుందన్నారు.

మన రాష్ట్రంలోని శ్రీకాకుళంలో ఓ షాపింగ్ మాల్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బంది లోపలకు వెళ్లడానికే ఆరుగంటల సమయం పట్టిందని, లోపల ఉన్న దుస్తులు కాలడంతో అధిక పొగ కమ్మేసిందని, దీంతో చాలా మంది ఊపిరాడక ఇబ్బంది పడ్డారన్నారు. ఈ పరిస్థితి ఇతర ప్రాంతాల్లో తలెత్తకుండ ప్రతి అపార్ట్ మెంట్ ఎన్ ఓ సీ ఇచ్చే సమయంలోనే అన్ని ఏర్పాట్లు పరిశీలిస్తున్నామన్నారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో పాటిస్తున్న నిబంధనలు ప్రజల మేలు కోసమేనన్నారు. సమావేశంలో అగ్నిమాపక శాఖ డైరక్టర్ డి. మురళీ మోహన్, అడిషనల్ డైరక్టర్ టి. ఉదయ్ కుమార్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె. వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.

# చినుకుపడితే చెరువుగా మారుతున్న రహదారి



**రద్దీ రోడ్డు కావడంతో ప్రయాణికుల తీవ్ర ఇబ్బంది**

**డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రహదారి నీరు**

**నందిగామ, మే 21, మేజర్ న్యూస్:** రామన్నపేట రోడ్డులో గల అమ్మ డయాగ్నస్టిక్స్ సెంటర్ వద్ద డ్రైనేజీ కల్వర్టు రహదారి కన్నా ఎత్తుగా ఉండటం వల్ల పశువుల ఆస్పత్రి దగ్గర నుంచి రహదారి పల్లంగా ఉండటంతో వర్షపు నీరు మొత్తం అమ్మ డయాగ్నస్టిక్స్ సెంటర్ వద్ద కి చేరి వాహన దారులు, ప్రయాణికులు, రోగులు, కోర్టు సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డివిఆర్ కాలనీ మొదలుకొని రామన్నపేట వరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ రహదారి వెంట ప్రయాణించడం జరుగుతుంది. పెద్ద ఎత్తున నీరు అక్కడ నిల్వ ఉండటంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల తో పాటు ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## మినీ మహానాడులో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ, బీజేపీ నాయకులు

**పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

**తిరువూరు మేజర్ న్యూస్ :** విస్సన్నపేట మండలం పుట్రేల పంచాయతీకి చెందిన వైసీపీ, బీజేపీ నాయకులు తిరువూరులో మంగళవారం శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి మినీ మహానాడులో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఏ.ఎమ్.సి డైరెక్టర్ కొలికపోగు బాల, పుట్రేల టీడీపీ సీనియర్ నాయకులు గాదె వెంకటేశ్వరరావు (జి.వి.ఆర్) ఆధ్వర్యంలో పుట్రేల పంచాయతీకి చెందిన బీజేపీ నాయకులు చండిక వేణు బాబు, వైసీపీ నాయకులు కొలికపోగు రవి అనుచరులు భారీ సంఖ్యలో టీడీపీలో చేరారు. వీరికి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే టీడీపీకి చెందిన దొడ్డ కవిత, దొడ్డ హర్షవర్ధన్ రెడ్డి ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలవగా ఆప్యాయంగా వారికి పార్టీ కండువాలు కప్పటం జరిగింది.

## జాతీయ రెజ్లింగ్ పోటీలకు నిహారిక, కుమార్



**విజయవాడ, మే21, మేజర్ న్యూస్ :** ఈ నెల 25 నుంచి 27 వరకు హర్యానా రాష్ట్రంలోని పల్వాల్‌లో జరిగే అండర్ -17 జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు బి.నిహారిక, బి.కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఎన్‌టీఆర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఇంచార్జి కార్యదర్శి డి శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల చిత్తూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో త్రివేణి కళాశాల కు చెందిన నిహారిక 36-40 కేజీల విభాగంలోను, 41-45 కేజీల విభాగం లోవిస్ కె పి వి వి హిందూ హై స్కూల్‌కు చెందిన బి.కుమార్‌లు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి బుధవారం ఉదయం లక్కీ షాపింగ్ మాల్‌ను వీఎంసీ సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్**, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999